గుంతలను పూడ్చివేసిన దృశ్యం

'వార్త'కు స్పందన

గుంతలను పూడ్చివేశారు

చిన్నశంకరంపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త:
మడూర్ నుండి శాలిపేటకు వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకోని ఫైబర్ కేబుల్ కోసం పెద్ద గుంతలను తీశారు. రాత్రి సమయాలలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆగస్టు 10వ తేదిన గుంతలు తీస్తున్నారు.... సూచికలు మరుస్తున్నారు అనే శీర్షికన 'వార్త'లో ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన అధికారులు బుధవారం నాడు గుంతలను పూడ్చివేయించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

గిరిజన గురుకులంలో టీచర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణఖేడ్, సిర్గాపూర్: ఆగస్టు 16 ప్రభాతవార్త: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ గిరిజన మహిళ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో టీచరు పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.ఎస్.కల్యాణ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ బిఎడ్, పీజీ ఉత్తీర్ణులైన మహిళలు గురుకుల పాఠశాలలో విద్యను బోధించేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. పీజీలో 50 శాతం ఉత్తీర్ణత కలిగిఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖాళీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. టీజీటీ ఇంగ్లీష్1, టీజీటీ సైన్స్ 1, టీజీటీ ఇంగ్లీష్ 1 టీజీటీ సైన్స్1, ఇంటర్‌స్థాయిలో జువాలజీ జేఎల్ 1, మాథ్స్ జేఎల్ 1, పీజీక్స్ జేఎల్ 1, ఈ విధంగా ఉన్నాయన్నారు. ఆసక్తిగల మహిళ అభ్యర్థులు ఈనెల 21వ తేదీలోగా కార్యాలయ పనివేళాల్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈనెల 23న దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు సిర్గాపూర్ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో డెమో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. మిగతా వివరాలకు సెల్‌నెం. 8383925391నెంబకు సంప్రదించాలని ఆమె కోరారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఖాళీగా ఉన్న

బూత్ లెవల్ అధికారులను నియమించాలి

జిల్లా అదనపు కలెక్టర్, రిటర్నింగ్ అధికారి గరిమా అగర్వాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మండలాలలో ఖాళీగా ఉన్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవల్ అధికారులను త్వరగా నియమించాలని జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గరిమాఅగర్వాల్ తహశీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో దుబ్బాక నియోజకవర్గంలోని మండలాల తహశీల్దార్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. శాసనసభ సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నందున నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బూత్ లెవల్ అధికారులు లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి పంచాయతీకార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లను బూత్ లెవల్ అధికారులుగా నియమించాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్ కనెక్షన్, దివ్యాంగ ఓటర్లకు ర్యాంపులు ప్రతి పోలింగ్ కేంద్రాంలో ఉండేలా సరిచేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, నూతన ఓటరు నమోదు పకడ్బంధీగా చేపట్టాలన్నారు.

పంట పొలాలను నాశనం చేస్తున్న కోతులు

వ్యవసాయ క్షేత్రంలో పంటను నాశనం చేస్తున్న కోతుల గుంపు

పావన్నపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త: కోతులు పంట పొలాల్లోకి వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయని, కోతుల బెడద నుంచి పంటలను రక్షించాలని మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామ రైతులు వినతి చేస్తున్నారు. గ్రామ శివారులో రైతులు అప్పుసొప్పులు చేసి పంటలను సాగు చేస్తుండటంత ఎదుగుతున్న పంటలపై కోతులు (కొండెంగలు) గుంపులు గుంపులుగా చేరి పంటలను నాశనం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలను నాశనం చేస్తున్న కోతులను బెదిరించేందుకు యత్నించిన రైతులపైకి దాడిచేసేందుకు వస్తుండటంతో వాటిని పంటల నుంచి వెళ్లగొట్టేందుకు భయకంపితులవుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ కూలి పనులు చేసేందుకు కూలీలు పనులకు రావడానికి జంకుతున్నారని రైతులు మనోవేదన చెందుతున్నారు. వ్యవసాయ క్షేత్రాల వద్ద కోతులు రాకుండా టపాసులు, డప్పు చప్పుళ్లు చేసిన ప్రయోజనం శూన్యమని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి తమను రక్షించాలని గ్రామ రైతులు వినతి చేస్తున్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధిపరచడమే ప్రభుత్వ లక్ష్యం

హోంమంత్రి మహమూద్ అలీ

హోంమంత్రి నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న పోలీసులు

నారాయణఖేడ్, ఆగస్టు 16 ప్రభాతవార్త: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో సంగారెడ్డిలో జాతీయజెండాను ఆవిష్కరించారు. సంగారెడ్డిజిల్లా నారాయణఖేడ్ పోలీసుస్టేషన్ సర్కిల్‌లో పనిచేస్తున్న పోలీసులకు ఉత్తమ అవార్డులు దక్కాయి. సంగారెడ్డిలోని పోలీసు పరేడ్ మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. పోలీసు స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా మంగళవారం హోంమంత్రి మహమూద్ అలీ, కలెక్టరు శరత్ కుమార్, ఎస్పీ రమణకుమార్ చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్ శాంతకుమార్, రైటర్ రాజు, రైటర్ ముస్తాక్‌లు పురస్కారాలు అందుకున్నారు. వీరిని నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి, పోలీసు సిబ్బంది అభినందించారు.

సిఎం పర్యటన 23వ తేదీకి వాయిదా

-జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త: జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున వాతావరణ శాఖ జిల్లాలో ఎల్లో అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఈ నెల 19న జరపతలపెట్టిన సమీకృత కార్యాలయం,జిల్లా పోలీసు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఈ నెల 23వ తేదీరికి వాయిదా పడిందని, తిరిగి ఆ రోజు యదావిధిగా షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

143వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

రామాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త: రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని చేస్తున్న నిరాహార దీక్షలు బుధవారానికి 143వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తొలిదశలో రెవెన్యూ డివిజన్ ఉద్యమం 183 రోజులు రిలే దీక్షలు ధర్నాలు, రాస్తారోకోలుచేయగా మంత్రి హరిష్‌రావు కల్పించుకొని హోళి పండుగ సందర్భంగా ఇంటికి పిలుపించుకోని రాష్ట్రంలో కొత్త డివిజన్ల కానీ ఏర్పడితే అందులో మొదటి ప్రాధాన్యత ఇచ్చి రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటింపచేస్తామని చెప్పి దీక్షలు బంద్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైన మాట ప్రకారం రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

బలహీనవర్గాల ఆర్థిక స్వావలంబనకే బిసిబంధు

ఎమ్మెల్యే పొడితెల సతీష్‌కుమార్

హుస్నాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త
రాష్ట్రంలోని బలహీనవర్గాల ఆర్థిక స్వావలంభన కోసమే సిఎం కెసిఆర్ బిసిబంధు పథకం తీసుకొచ్చారని ఎమ్మెల్యే పొడితెల సతీష్‌కుమార్ అన్నారు.బుధవారం ఎంపిడివో కార్యాలయంలో నియోజకవర్గంలోని బలహీనవర్గాల ప్రజలకు బిసిబంధు చెక్కులను ఆయన అందచేసారు. ఈ పథకంలో 295 మంది లబ్ధిదారులకుగాను 2కోట్ల 95లక్షల విలువగల చెక్కులను అందచేసారు. ఇది నిరంతర ప్రక్రియ అని సతీష్ కుమార్ భరోసా ఇచ్చారు. ప్రధానంగా కులవృత్తులకు చేయూతనిచ్చేలా ఈ పథకాన్ని రూపొందించారని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయలతో కులవృత్తులను పరిరక్షించేందుకేనని సతీష్‌కుమార్ అన్నారు. బలహీనవర్గాల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో పథకానికి రూపకల్పన చేసారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, సైదాపూర్ మండలాల్లోని బలహీనవర్గాలకు చెందిన 7232 మంది దరఖాస్తులు చేసుకోగా 6022 మందిని లబ్ధిదారులుగా గుర్తించామని బుధవారం ఈ మేరకు 295మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నామని ఇది నిరతంర ప్రక్రియ అని సతీష్ కుమార్ భరోసా ఇచ్చారు.బిసిబంధు కోసం ఎంపిక కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి ఈ పథకం అందుతందని చెప్పారు. అక్కన్నపేట మండలానికి 39, హుస్నాబాద్ మండలానికి 30, హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

వారికి 33, కోహెడ మండలానికి 44, చిగురుమామిడి మండలానికి 33, సైదాపూర్ మండలానికి 43, భీమదేవరపల్లి మండలానికి 36, ఎల్కతుర్తి మండలానికి 35, వేలేరు మండలానికి చెందిన రెండు చెక్కులను సతీష్‌కుమార్ తన చేతుల మీదుగా అందచేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు పదివేల రూపాయల రుణం కోసం బ్యాంకుల చుట్టూ బలహీనులు పడిగాపులు కాస్తూ అధికారులు, బ్యాం కర్ల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండేవని కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక బలహీనవర్గాలు ఎలాంటి హామీ లేకుండా లక్షరూపాయలను లబ్ధిదారుకు అంద చేస్తున్నారని చెప్పారు. ఇందులో ప్రతీపైసను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని లబ్ధిదారులకు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో కులవృత్తులు మరుగున పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రస్తుతం కులవృత్తులకు జీవంపోసేలా గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, ముదిరాజ్‌లకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీచేసూ చెరువులలో వదులుతుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, హన్మకొండ అర్బన్ జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడి పోగుల శ్రీరాంరెడ్డి, వెస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజితవెంకన్న, ఎంపిపి లకావత్ మాసానసుభాష్, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలూనాయక్, కోహెడ ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్, జడ్పీటిసి భూక్య మంగశ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మెన్ ఎడబోయిన రజిని తిరుపతి రెడ్డి,మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవిందర్, పెరుక భాగ్యరెడ్డి, బొల్లి కల్పన శ్రీనివాస్,



ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ

మెదక్ అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం పల్లెబాట, బస్తీబాట కార్యక్రమంలో భాగంగా బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మెదక్ పట్టణంలోని 12, 13, 27వ వార్డుల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి, దళితబంధు, బీసీ బంధు, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య పింఛన్, ఒంటరి మహిళ పింఛన్, వికలాంగుల పింఛన్ రావలసిన వారి నుండి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఈ దరఖాస్తులను ఈ నెల 17వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్‌లకు అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు లబ్ధిదారులకు అందేవరకు వారి పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, నాయకులు లోకేష్, బక్కవారి శివ, కల్కి నాగరాజు, సంగీత, బసవరాజు, ప్రభాకర్, చిరంజీవి పాల్గొన్నారు.

ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా దండు శివకుమార్

రామాయంపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త: రాష్ట్ర ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శిగా దండు శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. శివకుమార్ నిమామకం పట్ల పీసీసీ నేతలు మ్యాడం బాలక్రిష్ణ, సుప్రబాత్‌రావులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, హఫిజ్ మొల్సబ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్, వైస్ ఎంపీపీలు సత్యంగౌడ్, ఎంపీటీసీలు గోండ స్వామి, ప్రసాద్‌గౌడ్, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ సల్మాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ కుమార్‌సాగర్, చింతల స్వామి, అల్లాడి వెంకటేష్, నాగేందర్, నవీన్, గౌతమ్,చింటూ, సంపత్, రాజశేఖర్,జాకీర్,ప్రభాకర్, జయంత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

దండు శివకుమార్‌కు నియామకపు ఉత్తర్వులను అందిస్తున్న దృశ్యం

కలెక్టరేట్‌లో వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్హులైనవారికి దళితబంధు అందజేయాలి

డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త : జిల్లాలో అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం అందించాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం గ్రామానికి 5 లేదా 10 ఇస్తూ మోసంచేస్తుందన్నారు. దళితబంధు పథకంతో గ్రామాల్లో దళిత కుటుంబాల్లో సర్కారు చిచ్చుపెడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితులకు న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మరో మారు దళితులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మీసం మహేందర్, పర్శరాములు, నర్సింలు, గణేష్, జయంత్, ప్రశాంత్, రవి, బాలు, నరసింహులు, రవి, మనోజ్, ప్రవీణ్, యాదగిరి, రవి, ఎల్లయ్య, శ్రీకాంత్, కిషన్, భూపాల్, చిన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలు

మిరుదొడ్డి, ఆగస్టు 16, ప్రభాతవార్త : అక్బర్‌పేట-భూంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్‌నర్సాగౌడ్, ఉపాధ్యక్షులు గజభీంకర్ అశోక్ అధ్వర్యంలో బుధవారం బేగంపేట, ఖాజీపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బేగంపేట కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ అధ్యక్షులుగా ఉద్దమారి సతీష్, ఉపాధ్యక్షులుగా పోతారం ముత్యాలు, కార్యదర్శి గా పంజ మహేందర్‌లను ఎన్నుకున్నారు. అనంతరం ఖాజీపైర్ నూతన గ్రామ అధ్యక్షులుగా గజబీంకర్ రాజు, ఉపాధ్యక్షులుగా తుడుం స్వామి, కార్యదర్శిగా మార్కంటి శేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లా డుతూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామాన్నరు.కార్యక్రమంలో నాయకులు యాదవరెడ్డి, బాలు, రమేష్, తరుణ్,చందు, వెంకటస్వామిగౌడ్, యాదగిరి, స్వామి పాల్గొన్నారు.

నియామకం పత్రం అందిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే....

పోడుభూములకు హక్కులు కల్పిస్తాం

మెదక్, ఆగస్టు 16, ప్రభాతవార్త :
కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇప్పిస్తామని మెదక్ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం హవేళీఘనపూర్ మండల పరిధిలోని కొచ్చెడుతండా, ఔరంగాబాద్ తండా, స్కూల్ తండా గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు మూడెకరాల భూమిని ఇస్తామని, ఉన్న భూమిని ప్రభుత్వం ధరణి వ్యవస్థతో గిరిజనుల కడుపు కొట్టిందని ఆయన ఆరోపించారు. నేడు మెదక్ ఆత్మగౌరవ యాత్రలో బాగంగా చేపడుతున్న గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న అవినీతి గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు చెందాల్సిన 3 ఎకరాల భూమిని అందజేస్తామని ఆయన హామి ఇచ్చారు. ప్రభుత్వం పోడుభూముల సర్వేపేరా గిరిజనుల కడుపు కొట్టిందని ఆయన విమర్శించారు.ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం 5 వేల రూపాయలు ఇస్తామని తెలియజేశారు. బ్యాంకుల్లో ఉన్న అప్పులు ఏ రైతన్నా కట్టవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మాట్లాడుతున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

ఏర్పడగానే మొట్టమొదలగా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలను పక్కతోవ పట్టించడానికి డబుల్‌బెడ్‌రూంల స్కీం పథకాన్ని ఆవిష్కరించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికి మండలంలో డబుల్ బెడ్ రూంలు నిరుపేదలకు అందజేయలేరని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెపుతారని బీఆర్‌ఎస్ నాయకుల అవినీతిని బయటపెడతారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ మామిల్ల ఆంజనేయులు, పల్లె రాంచందర్‌గౌడ్, శ్రీనివాస్, గూడూరి ఆంజనేయులు, శ్యాంసుందర్, రామారావు, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్, ప్రేమ్‌కుమార్, మహేష్‌బాబు, హరిలాల్, సూర్యనాయక్‌తో పాటు గ్రామస్థులు, ఇతరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో నమ్మె చేస్తున్న రెండో ఎఎన్ఎంలు

రెండో ఎఎన్ఎంలను క్రమబద్దీకరణ చేయాలి

ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
16 ఏళ్లుగా పనిచేస్తున్న రెండో ఎఎన్ఎంలను క్రమబద్దీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో రెండో ఎఎన్ఎంలు సమ్మెకు దిగారు. రెండో ఎఎన్ఎంలు చేపట్టిన సమ్మెకు అయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. జిల్లాలో 147 మంది రెండో ఎఎన్ఎంలు 16 ఏళ్లుగా పని చేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే అన్ని రకాల అరోగ్య పథకాలు రెండో ఎఎన్ఎంలుగా అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో ఎఎన్ఎంలకు బేసిక్ ఇవ్వకపోగ నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్ష రాయాలని ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. అన్‌లైన్ అఫ్ లైన్ పనులతో మానసిక ఒత్తిడికిలోనై చాల మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో ఎఎన్ఎంలపై ప్రభుత్వం కపట ప్రేమ చూపుతు సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదన్నారు. రెండో ఎఎన్ఎంలను క్రమబద్దీకరణ చేసి ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎంల జిల్లా నాయకులు సునీత, సంగీత, వీణ, అనురాధ, జ్యోతి, బాబామ్మ, జయంతి, బాలనర్సవ్వ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట మోడల్ స్కూల్ సిబ్బంది ఆందోళన

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న మోడల్ స్కూల్ సిబ్బంది

సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త : మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. బుధవారం మోడల్ స్కూల్ హాస్టల్ నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ అందోళన చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌కు అందించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ వర్కర్స్ అతి తక్కువ వేతనాలతో గత 10 యేండ్లుగా పని చేస్తున్నారని తెలిపారు. హాస్టల్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలు పెంచి నిర్దిష్ట డ్యూటీ చార్ట్ అమలు చేయాలన్నారు. 24 గంటల పని విధానం రద్దు చేసి 8 గంటల డ్యూటీ చార్ట్ అమలు చేయాలన్నారు. స్కూల్, హాస్టల్‌లో ఖాళీగా ఉన్న స్వీపరు, వాచ్‌మెన్ స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో బాలుబాయ్, సంధ్య, రాజమణి, స్వామి, మాధవి, సుజాత,ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు 'గృహలక్ష్మీ' : ఎమ్మెల్యే

చిన్నశంకరంపేటలో చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త: ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధితులకు రూ.3200 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధితులకు తప్పకుండా గృహలక్ష్మీ పథకాన్ని అందిస్తానని తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు రూ.4.60 లక్షల సిఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఆమె మాట్లాడుతూ ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులకు గృహలక్ష్మీ పథకం అందిస్తానని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే రైతులు మరింత పేదవారయ్యారని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులు ఎలా ఉన్నారో గమనించాలన్నారు. వారి సంక్షేమానికి పెద్దపీట వేసి రైతుబీమా, రైతుబంధు అందిస్తున్నట్లు తెలిపారు. లక్ష రూపాయలలోపు ఉన్న రైతులకు రుణమాఫీ అయిందని, ప్రతి ఒక్క రైతుకు ప్రతి సంక్షేమ పథకం అందించడానికి కేసీఆర్ తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు.మండల పరిధిలోని చందంపేట గ్రామానికి చెందిన యాదగిరి ఇటీవల ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందగా భార్య నాగరాణికి 2లక్షల రుపాయల పార్టీ భీమా చెక్కును అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, తహసీల్దార్ చంద్రశేఖర్, సర్పంచులు లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, పోచయ్య, శ్రీలత, హేమ చంద్రం, దుర్గపతి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీకాం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న కౌన్సిలర్ శంకర్‌నాయక్

దుండిగల్, ఆగస్టు 16 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి తాండా-2లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రాన్యూయెల్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి కౌన్సిలర్ శంకర్‌నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్న గ్రాన్యూయెల్స్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కంపెనీ సిహెచ్ఆర్‌వో ఉమారావు మాట్లాడుతూ నిరుపేదలు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలకు తమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. కార్పొరేట్ అఫైర్స్ పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్‌తో కూడిన కిచెన్, నూతన పాఠశాల భవనము నిర్మించేందుకు చారిటీ నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్ అడ్మిన్ ప్రభాకర్‌రెడ్డి, సిఎస్ఆర్ లోకేష్, నాయకులు రవీందర్‌నాయక్, ప్రేమ్ సింగ్, అమర్‌సింగ్, హనుమంతునాయక, స్వామినాయక్, శాంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నెలవు కళలు

రవీంద్రభారతి, ఆగస్టు 16 ప్రభాతవార్త : ప్రపంచంలో అత్యంత ప్రాముఖ్యతను చాటుకున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నెలవు, నిదర్శనం కళలేనని వక్తలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాకారులు వైవిధ్యభరితమైన అంశాలతో కళాప్రదర్శనలిచ్చి ప్రేక్షకులను పరవశులను చేశారు. చిరుజల్లుల రాత్రివేళ జాతీయస్ఫూర్తిని ఇనుమడింపజేస్తూ కవుల కలాలనుండి జాలువారిని కవితలు, సుమధురగాత్రంతో కవితాగానం, అద్భుత అంశాలతో సంప్రదాయ, జానపద, శాస్త్రీయ నృత్యాలు, ప్రముఖ గాయకుడు వి.రామకృష్ణశర్మ, మతసామరస్యం, దేశభక్తి, స్వాతంత్ర సమరమాన్ని కళ్లకుకడుతూ దేశం కోసం పోరాడిన యోధులను గుర్తుచేస్తే ప్రజల్లో ఏకతాభావాన్ని ప్రోదిగొల్పుతూ ఆలపించిన పాటల తోపాటు పలువురు వర్ధమాన గాయకులు వి.మంజుల, జయ, లక్ష్మీ సతీష్‌కుమార్, అనన్య భరద్వాజ్, శ్రావ్య తదితరుల బహుభాషా స్వరమాధురి, చిన్నారి కళాకారుల నృత్య పాదవిన్యాసాలు కళాభిమానులను సమ్మోహితుల్నిచేసి మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకుడు పిడమర్తి గణేశ్ తదితరులు కళాకారులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

మనబస్తీ మనబడి పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ అనుదీప్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్, విద్యాసంస్థ అధికారులు

నాంపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త : నగరంలో మన బస్తి మన బడి కార్యక్రమంలో మంజూరైన పనుల న్నింటినీ సత్వరమే పూర్తిచేయాలని హైదరబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఇంజనీరింగ్ అధికారులను బుధవారం ఆదేశించారు. కాచిగూడలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన మనబస్తి మనబడి కార్యక్రమ జరుగు తున్న పనులను స్వయంగా పరిశీ లించి అధికారులకు తగిన సూచనలిచ్చారు. ఆ ప్రాంగణంలోని జూనియర్ కాలేజీ, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ముచ్చటిస్తూ ముఖ్యమైన ఈ సంవత్సరం కష్టపడి చదివి మంచిమార్కులు తెచ్చుకుంటే మంచి కాలేజీలో సీటుపొంది జీవితంలో స్థిరపడవచ్చని తెలిపారు. పాఠశాలలోని వసతులు, సమస్యలను ప్రదానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రోహిణి, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ప్రదానోపాధ్యాయురాలు సుకన్య, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల కోసం కబ్రస్తాన్ ఏర్పాటుకు కృషి

కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్

వక్స్‌బోర్డు చైర్మన్ మసిదుల్లా ఖాన్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, ఆగస్టు 16 ప్రభాతవార్త: నాచారం డివిజన్‌లో ముస్లిం మైనార్టీల కోసం కబ్రస్తాన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్ పేర్కొన్నారు. కబ్రస్థాన్ ఏర్పాటు కోసం పలు మార్లు వినతులు వచ్చిన నేపథ్యంలో బుధవారం నాంపల్లిలోని హజ్ హౌజ్‌లో వక్స్ బోర్డు చైర్మన్ మసీదుల్లా ఖాన్‌ను కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ కలిసి వినతిపత్రాన్ని అందజేసి కబ్రస్థాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు చైర్మన్ మసీయుల్లా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్‌లోని చాంద్ పాషా దర్గాలో ప్రభుత్వ భూమి ఉన్నదని సదరు స్థలాన్ని సర్వే చేయించి నాచారం, మల్లాపూర్ డివిజన్ ప్రజలకు కబ్రస్థాన్ ఏర్పాటుకు కృషి చేయాలని వారిని కోరినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తహసీల్దార్‌కు సర్వే చేయించమని చెబుతామని చైర్మన్ హామినిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, మైనార్టీ నాయకులు బద్రుద్దీన్, జాకీర్ హుస్సేన్, రఫిక్, ఎండి గౌసుద్దీన్, అజ్మీరా షాయిన్, జహీర్ హఫీజ్, కట్టబుచ్చన్న గౌడ్, అంజి, శివకుమార్ తధితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్‌తో వాగ్వాదానికి దిగిన ఇద్దరికి 20రోజుల జైలు

తార్నాక, ఆగస్టు 16 ప్రభాతవార్త: విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో వాగ్వాదం చేసి విధులను అడ్డుకున్న ఇద్దరి వ్యక్తులకు 20 రోజులు కోర్టు జైలు శిక్షను విధించింది. నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తార్నాక చౌరస్తాలో ఈ నెల 10న ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మాణికేశ్వరీనగర్‌కు చెందిన శ్రీశైలం, చిలుకలగూడకు చెందిన ప్రశాంత్ లు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగి విధులకు ఆటంకం కల్గించారు. దీంతో కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు ఒ.యూ పోలీసులు కేసు నమోదు చేసి ఆధారాలను కోర్టు ముందు ఉంచారు. దీంతో నాంపల్లిలోని 8వ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ లక్ష్మణ్ రావు విధులకు ఆటంకం కల్గించిన ఇద్దరికి 20 రోజులు జైలు శిక్షను విధించారు.

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఉద్యోగ భద్రత కల్పించాలి

కొంపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త : ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కొంపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది బుధవారం చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమీషనర్ శ్రీహరిలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మున్సిపల్ ఆవిర్భం నుండి అరకొర జీతాల తో పనిచేస్తున్నామని జీతాలు పెంపుదల చేయడంతో పాటు రెగ్యూలరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. స్పందించిన చైర్మన్, కమీషనర్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామని హామినిచ్చారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

బండారి లేఅవుట్‌లో పనులను ప్రారంభిస్తున్న కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు

నిజాంపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్ఎన్‌డిపి పనులు జరుగుతున్న క్రమంలో బండారి లేఅవుట్‌కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. వర్షాలు కురుస్తున్న సమయంలో సమస్యత మరింత తీవ్రంగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయాన్ని కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన వారు బుధవారం రోడ్ల మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాతినేని లక్ష్మీకాంతారావు, ట్రెజరర్ మల్లు వెంకట నర్సింహా రెడ్డి, వార్డు అధ్యక్షులు పువ్వాడ విజయరవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల నిరాహార దీక్షకు ప్రజా ఏక్తా పార్టీ మద్దతు

గోషామహల్,ఆగస్టు16ప్రభా తవార్త: భవన నిర్మాణ కార్మికు లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సిఐటియూ ఆధ్వర్యంలో గౌలిగూడ చమన్, బేగం బజార్ లేబర్ అడ్డా వద్ద కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త కార్మికుల కు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించి మద్దతు తెలిపారు. శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ కార్మికుల కు కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాలు వెంటనే కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని,పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్‌కుమార్, గోషామహల్ జోనల్ నాయకులు కె.జంగయ్య,పి.నాగేశ్వర్, టి.అంజయ్య, పి.భాగ్యమ్మ, అంజయ్య, లాలు నాయక్,కె.నర్సిహులు,కె.రాజు, బాల్‌రాజ్, రమేష్ పాల్గొన్నారు.

ఎఫ్‌టిఎల్ స్థలంలో ఆక్రమణల తొలగింపు

కొంపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త: కొంపల్లి, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఉన్న సుమాల్ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లలో కొంతకాలంగా అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నట్లు కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఇరిగేషన్, రెవిన్యూ యంత్రాంగం సదరు చెరువును సందర్శించి ఆక్రమణలు చోటు చేసుకుంటున్నట్లు గుర్తించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బుధవారం పోలీసు బందోబస్తు మధ్య ఇరిగేషన్ డీఈ సురేష్ ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమాల్ చెరువు సుమారు 45ఎకరాల విస్తీర్ణంలో ఉందని చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమిస్తే నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఇ నికేష్‌కుమార్, ఆర్ఐ చంద్రకాంత్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ ఇర్షాద్, పోలీసులు, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాలలో అరుదైన శస్త్రచికిత్స

నిజాంపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త: బాచుపల్లిలోని మమత అకాడమీ మెడికల్ సైన్స్ వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ఓ కార్మికుడి ప్రాణాలు కాపాడారు. బాచుపల్లి సమీపంలో భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మూడవ అంతస్థు నుండి కిందపడిపోయాడు. ఈప్రమాదంలో అతని చాతి ఎముకలు విరిగి ఊపిరితిత్తులలోకి ఒక కర్ర, ఇనుపచువ్వ గుచ్చుకుపోయాయి. దీంతో సహా కార్మికులు అతన్ని సమీపంలో ఉన్న మమత వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉన్నట్లు గుర్తించి అరుదైన శస్త్రచికిత్స చేయడంతో కార్మికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈశస్త్ర చికిత్సకు సుమారు రూ,6లక్షలు అయ్యేదని, మమత వైద్యుల బృందం రూ,1లక్ష రూపాయాలలో పూర్తి చేశారని మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడ నయన్‌రాజ్ తెలిపారు. శస్త్ర చికిత్స పాల్గొన్న కార్డియాలజీ లంగ్స్ స్పెషలిస్ట్ డా.విజయ్, అనస్థీషియ, మెడికల్ డైరెక్టర్ డా.చంద్రశేఖర్, డీప్యూటి సూపరిండెంట్ డా.ప్రణీత్‌లకు అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా బాధితుని కుటుంసభ్యులు వైద్యశాల నిర్వాహకులకు వైద్యుల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మవారిని వేడుకుంటే కోరుకున్నకోర్కెలు నెరవేరుతాయి : జంపనప్రతాప్

1వ వార్డు బాపూజీ నగర్ నల్లపోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్, బిజెపి నేత రఘుచరణ్

కంటోన్మెంట్,ఆగస్టు 16 ప్రభాతవార్త: అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని 1వ వార్డు బాపూజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిజెపి ఓబిసి రాష్ట్ర ఎగ్జిక్విటీవ్ చైర్మన్ రఘుచరణ్,కవిత, ప్రముఖ వ్యాపారవేత్త ఓం చరణ్, సుమలతల ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, రామారావు, అజిత్, దుర్గయ్య, నరి ్సంహ్మ, జహింగీర్, మారుతీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : శ్రీగణేష్

1వ వార్డు చిన్నతోకట్టలో అన్నదానం చేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 16 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. అమావాస్యను పురస్కరిం చుకొని 6వ వార్డు చిన ్నతోకట్ట మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ఆకలి మంటలతో అలమటిస్తున్న పేద ప్రజల ఆకలి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆలయ కమిటీ ఎసభ్యులు సభ్యులు జాజుల క్రాంతీ, సాయిలు శాలువకప్పి ఘనంగా ఎసత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పాండు యాదవ్, నరి ్సంగ్ రావ్, కాంగ్రెస్ నేత రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ అల్వాల్‌లో అమావాస్య అన్నదానం

అన్నదానంలో ఎమ్మెల్సీ బుగ్గారపు జనార్ధన్

అల్వాల్, ఆగస్టు 16 ప్రభాతవార్త: ఓల్డ్‌అల్వాల్ అంబేద్కర్ నగర్ బస్ స్టాండ్ వద్ద బుధవారం అమావాస్య సందర్భంగా అన్నదానం జరిగింది. ప్రతి అమావాస్య రోజును ఆర్యవైశ్య సంఘం అన్నదానం చేయడం జరుగుతోంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ బుగ్గారపు జనార్ధన్ మాట్లాడుతూ అమా వాస్య రోజున ఆకలిగా ఉన్న వారి కడుపు నింపడం పుణ్యమని తెలిపారు. అల్వాల్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఉన్నతమైన కార్యక్రమంలో పాలు పంచుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గుప్త, రాగి రమేష్, సత్య నారాయణ, రామ్‌చందర్, నాగేంద్రరావు పాల్గొన్నారు.

నేటి నుంచి సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో రుక్మిణీ బాయి స్పోర్ట్స్

కంటోన్మెంట్, ఆగస్టు 16 ప్రభాతవార్త: వెస్ట్ మారేడ్‌పల్లిలోని సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో గురువారం (నేటి నుంచి) ఈ నెల 19వ తేదీ వరకు 11 రుక్మిణీ బాయి స్మారక స్పోర్ట్ స అకాడమీ పోటీలు నిర్వహిస్తున్నామని స్కూల్ కరస్పాండెంట్ కె.జ్యోతి మధుసూదన్ రావ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగరంలోని అంతర్ పాఠశాలల పోటీలలో టేబుల్ టెన్నిస్,చెస్, క్యారమ్స్,వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో 70 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారన్నారు. విజేతలకు లక్షకు పైగా నగదు బహుమతులు, ట్రోఫీ,ప్రశంసపత్రాలు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.

గోవులను రక్షించాలి

గోవులకు గడ్డి వేస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అష్టల్‌గంజ్, ఆగస్టు 16 ప్రభాతవార్త: కుల,మతాలకు అతీతంగా గోవులను రక్షించాల్సిన అవసరం,భాద్యత ప్రతి ఒకరిపై ఉందని తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త అన్నారు.అధిక మాస శ్రావణ అమావాస్యను పురస్కరించుకుని బుధవారం మహాత్మగాంధీ బస్‌స్టేషన్‌లో ఉన్న గోశాలలో గోవులకు పూజలు చేసి గడ్డివేశారు. ఈకార్యక్రమంలో రంజనీశ్రీరామోజ్,సూర్యశుక్లా, శ్రీనివాస్ గుప్త,మనోజ్,వినిత్‌యాదవ్, వినయ్ తివారి,సునీల్ అగర్వాల్,రాజారాం,అరున్‌సింగ్,ప్రేమ్‌శుక్లా,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం : విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్ బోయినపల్లి వినోద్,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి,ఆగస్టు 16 ప్రభాతవార్త : విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని రాష్ట్ర విదా ్యశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మన బడి,మన బస్తీ,మన ఊరు కార్యక్రమంలో భాగంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం వైర్మన్ బోయినపల్లి వినోద్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌తో కలిసి రెండు కోట్ల యాభై ఏడు లక్షల రూపాయలతో నిరి ్మంచనున్న పాఠశాల అదనపు తరగతి గదుల పనులకు శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఒక యజ్ఞం లాగా మన ఊరు,మన బడి,మన బస్తీ మన బడికి శ్రీ కారం చుట్టారని తెలిపారు.తెలంగాణ విద్యార్థులు ఎక్కడకు వెళ్లిన పోటీలలో రాణించాలన్నదే ముఖ్యమంత్రి కేసిఆర్ అభిమతమని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి అరుణ,డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసేన,జడ్పీ చైర్ పర్సన్ అనితా రెడ్డి,టిఎస్ డబ్ల్యుఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి,ఎంఇఓ రాంరెడ్డి,కార్పొరేటర్ అర్చన జయ ప్రకాష్,డివిజన్ అధ్యక్షులు ధర్మారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,ధర్మపాల్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

కోట్ల సహకారం వల్లనే చిత్రపురి కాలనీ వెలిసింది : శ్యాంప్రసాద్‌రెడ్డి

చిత్రపురి కాలనీలో కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి విగ్రహం ఆవిష్కరణ

మణికొండ చిత్రపురి కాలనీలో మాజీ సీఎం కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

నార్సింగి, ఆగస్టు 16 ప్రభాతవార్త : సమైక్యాంధ్ర మాజీ సీఎం కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి చొరవ వల్లనే సినీ కార్మికులుంటున్న చిత్రపురి కాలనీకి అంకురార్పణ జరిగిందని ప్రముఖ నిర్మాత, శ్రీలయ అధినేత శ్యాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోట్ల జయంతి వేడుకలను పురస్కరించుకొని చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ నాయకత్వంలో విజయ భాస్కర్‌రెడ్డి విగ్రహాన్ని సినీ ప్రముఖులైన దిల్‌రాజు, సి.కళ్యాణ్, దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం తెలుగు సినిమాలన్నీ చెన్నై పట్టణం, దాని పరిసరాలలో షూటింగ్ జరిపే వారని, ఆ సమయంలో తెలుగు సినిమా వాళ్లకు కొన్ని ప్రాంతీయ విభేదాలు ఎదురయ్యేవని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి వివక్షలు పోవాలంటే హైదరాబాద్, దాని పరిసరాల్లోనే షూలింగ్‌లు జరిగేలా సహకరించాలని, కార్మికులు ఉండేందుకు నివాసయోగ్యమైన స్థలాన్ని ఇవ్వాలని అప్పటి సీఏం కోట్ల విజయ భాస్కర్‌రెడ్డిని సినీ పెద్దలు కోరారని తెలిపారు. ఇందుకు కోట్ల సమ్మతించి మణికొండలో 67.ఎకరాల భూమిని ఇచ్చేందుకు సమ్మతించారని, ఇప్పుడిక్కడ 4.వేల మంది సినీ కార్మికులు నివాసముంటున్నారని వివరించారు. హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ మాట్లాడుతూ కార్మికుల కోరిక మేరకు అధ్యక్ష బాధ్యతలు చేపట్టి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేస్తూ వస్తున్నానని వివరించారు. ఇంకా చాలా సమస్యలున్నాయని, కొందరు కోర్టుకు వెళ్లి అభివృద్ధి నిరోధకులుగా పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ స్థలంలో ట్విన్ టవర్స్ కట్టి, ఇంకా ఇళ్లు రాని కార్మికులకు న్యాయం జరిగేలా నావంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

దీపం కాంతిలో భ్రమరాంబిక అమ్మవారి దర్శనం

చాంద్రాయణగుట్టలో పురాతనమైన స్వయంభూ చెన్న మల్లిఖార్జున స్వామి ఆలయం



దీపాల కాంతులలో భ్రమరాంబిక అమ్మవారు, చెన్న మల్లిఖార్జున స్వామి

చార్మినార్, ఆగస్టు 16 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణ గుట్ట శ్రీశైలం రహదారిలో ఎత్తైన కొండ గుహ లోపల పురా తనమైన స్వయంభూ శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి వారి ఆలయం కొలువు తీరి ఉంది.చార్మినార్‌కు దాదాపు ఐదు కిలోల మీట్లర్ల దూరంలో ఉన ్న శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి వారి ఆలయం గురించి చాలా మందికి తెలియదు. చాంద్రాయణగుట్ట ప్రధాన రహదారి కింది నుంచి స్వామి వారి ఆలయానికి చేరుకోవటానికి పొడవైన 120 మెట్లు ఎక్కవలసి ఉంటుంది.ఆలయాన్ని సందర్శించటానిక వచ్చే భక్తులకు స్వామి వారి యొక్క రూపం నిత్యం పసుపు బండారుతో అలంకరించబడి నయన మనోహరంగా కనపడుతుంది. పూర్వం ఇక్కడ ఉన్న కొండపై అల్పాయుష్కుడైన శ్రీ శ్వేత మహర్షి చేసిన తపస్సుకు మెచ్చుకుని శ్రీచెన్న మల్లిఖార్జున్ స్వామి వారు వెలిసారని సమాచారం. ఆలయం లోపల శివ లింగం కూడ ఉంది. కాగా ఈ ఆలయం ప్రాంగణంలోని గుహలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు కొలువై ఉన్నారు.శ్రీ భ్రమరాంభిక అమ్మవారి రూపం ఎంతో ముద్ద మనోహరంగా ఉంటుంది. అమ్మవారు ఉన్న గృహంలో విద్యుత్ దీపాలు వెలగవు. దీపం కాంతిలోనే శ్రీ భ్రమరాంబిక అమ్మ వారి దర్శనం భక్తులకు లభిస్తున్నది.ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీ భ్రమరాంబిక అమ్మ వారిని దర్శించుకుంటారు.శ్రీ భ్రమరాంబ అమ్మ వారు భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొలువు తీరి ఉన్నారు.

జోరుగా ఆలయం అభివృద్ధి పనులు.. 1996లో ప్రధాన ఆలయం మండపం వర్షం కారణంగా కొంత భాగం కృంగి పోగా మరమ్మతులు చేశారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండ కింది నుంచి కొండ మీదకు చేరుకోవటానికి వెళ్లె మెట్ల మార్గానికి సైతం 2004లో మరమ్మతులు జరిపారు.దురాక్రమణదారులు వల్ల ధ్వంసమైన శ్రీ భ్రమరాంబికా అమ్మవారి విగ్రహానికి నూతన విగ్రహంతో 2013లో పున:ప్రతిష్టి వైభవంగా జరిగింది. 2012లో ఆలయంలో శివలింగాన్ని పున:ప్రతిష్టించారు.శిధిలావస్థకు చేరిన శ్రీ వీర భద్ర స్వామి ఆలయాన్ని రుద్ర సత్యనారాయణ జ్ఞాపకార్థం 2021లో పునర్ నిర్మించి పున:ప్రతిష్ఠించారు.

ఆలయంలో అత్యంత వైభవంగా మహోత్సవాలు.. ఆలయంలో శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి వారికి ప్రతీ ఏడాది మార్గ శిర మాసంలో అత్యంత వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.శరన్నవరాత్రుల్లో శ్రీ భ్రమరాంబ అమ్మ వారికి పూజలు,అభిషేకాలు

మాట్లాడుతున్న రవికుమార్

రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త: రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ ఫోర్టు వర్కర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్(సీఐటీయూ) జిల్లా సమావేశం బుధవారం జిల్లా కేంద్రం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగం లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాల న్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందికిపైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని తెలిపారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని లేనట్లయితే ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మండల భాస్కర్, నాయకులు మామిడాల కనకయ్య, నరసింహులు, మహేష్, సుధాకర్, నరసింహులు, రాజశేఖర్, సుదర్శన్, అంజి పాల్గొన్నారు.

అర్హులకు అందని సంక్షేమ పథకాలు

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇమామ్(అత్తు)

సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందివ్వకుండా పార్టీ కార్యకర్తలకే అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం అప్లికేషన్లపై ఉన్న శ్రద్ద ప్రజా సంక్షేమం పై లేదన్నారు. గూడు లేని పేదలు సొంత ఇంటి స్థలంలో ఇళ్లు నిర్మించు కోవడానికి గృహలక్ష్మీ పథకం పేరిట రూ.3లక్షల ఆర్థిక సహాయం అంది స్తామని చెబుతూనే లేనిపోని షరతులు పెట్టడంతో అర్హులైన పేదలు ఇబ్బం దులు పడాల్సి వస్తుందన్నారు. మైనార్టీలకు మైనార్టీ బండ్ పేరిట రూ. లక్ష ఇస్తామని నామమాత్రంగా ఇస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ప్రభుత్వం కొత్తనాటకాలు ఆడుతుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు తప్పేట శంకర్, ఖయూజుద్దీన్, మధు, అనిల్, సంతోష్‌గౌడ్, సిద్ది రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ సర్కారు

టిపిసిసి ప్రధాన కార్యదర్శి హరికృష్ణ

నియామకం పత్రం అందిస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి హరిక ృష్ణ

సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త : సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులుగా రెక్కల సురేందర్‌రెడ్డిని నియమిస్తూ బుధవారం టిపిసిసి ప్రధానకార్యదర్శి పూజల హరికృష్ణ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దొంతి రెడ్డి మహిపాల్‌రెడ్డితో కలిసి నియామకం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలో పేతం చేయడానికి రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్నేష్‌రెడ్డి, జిల్లా అధ్య క్షులు బాలకృష్ణారెడ్డి అదేశాల మేరకు గ్రామ కమిటీ వేయడం జరిగిం దన్నారు. కాంగ్రెస్ పార్టీలో కిసాన్ సెల్ చాలా ముఖ్య పాత్రపోషిం చాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని రైతులను అదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. రైతులకు ఉచితంగా కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు మహేందర్‌రెడ్డి, గుర్రం అంజిరెడ్డి, బింగి యాదగిరి, అనిల్‌రెడ్డి, కనకయ్యగౌడ్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపాడాలి

సీపీ శ్వేత

సైక్లింగ్ చేసిన డాక్టర్ శ్రీకాంత్, రాజీవ్‌లను సన్మానిస్తున్న సీపీ శ్వేత

సిద్దిపేట రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త : ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపాడాలని సీపీ ఎన్.శ్వేత అన్నారు. హైదారాబాద్ నుంచి సిద్దిపేట వరకు బుధవారం వంద కిలోమీటర్లు సైక్లింగ్ చేస్తూ వచ్చిన డాక్టర్ శ్రీకాంత్, రాజీవ్‌లు సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతను మర్యాద పూర్వకం గా కలిశారు. దీంతో వారిని సీపీ అభినందించి సన్మానించారు. అనంతరం అమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రన్నింగ్, వాకింగ్, యోగా, స్విమ్మింగ్, సైక్లింగ్ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా నిత్యం వ్యాయామం చేసే వారు అసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేద న్నారు. కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపు రెడ్డి, ఎస్సీ సీఐ రఘుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజు, పరంధాములు, అశోక్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిపై

చర్యలు తీసుకోవాలి వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

సిద్దిపేట రూరల్, అగస్టు 16, ప్రభాతవార్త:

హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఈనెల 14న జరిగిన కాంగ్రెస్ పార్టీ చేరికల సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాలమూరు పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదని సిద్దిపేట జిల్లా పోలీసు సంఘం అధ్యక్షులు మన్నె రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం పాలమూరు పోలీసులపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన రేవంత్‌రెడ్డిపై చట్ట పరంగా చర్యలు తీసు కోవాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వంద రోజుల్లో అధికారం లోకి వస్తాం పోలీసుల గుడ్డలు ఊడదీస్తాం అసలు మిత్తితో తీస్తామని మనోభావాలను దె బ్బతీసేలా వ్యాఖ్యాలు చేయడం పట్ల అయన అవేదన వ్యక్తం చేశారు. 24 గంటలు ప్రజల రక్షణ, శాంతిభ ద్రతల కోసం పని చేస్తున్న పోలీసులపై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే

సిఎం పర్యటనలో రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయాలి

టిపిసిసి నేతలు సుప్రభాతరావు, మ్యాడమ్ బాలక్రిష్ణ

రామాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:
మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చిత్తశుద్ధి ఉంటే రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పై ముఖ్యమంత్రి కేసీఆర్ చేత ప్రకటన చేయిం చాలని తెలంగాణ పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడమ్ బాలక్రిష్ణలు డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరాన్ని బుధ వారం కాంగ్రెస్ నేతలు సంఘీభావం తెలిపారు. డివిజన్ ఏర్పాటుపై కొన్ని సంవత్సరాలుగా జరుగు తున్నప్పటికి స్థానిక ఎమ్మెల్యే ఏ మాత్రం పట్టించు కోవడం లేదన్నారు. రామాయంపేట పట్టణం ఇప్పుడు కళ తప్పిపోయిందన్నారు. రామాయం పేట రెవెన్యూ డివిజన్ కోసం ఎంతో మంది జెలు కు వెళ్లి తమ పోరాట పటిమను చాటి చెప్పారని కొనియాడారు. మెదక్ జిల్లాలో సీఎం పర్యటలోగా రామాయంపేటను రెవెన్యూ డివిజన్ ప్రకటన రాక పోతే చిన్నశంకరంపేట, రామాయంపేట, నిజాం పేట మండలాలలో మంత్రి హరిష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పర్యటనలను ఎక్కడికక్కడే అడ్డుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, హఫిజ్ మొల్సుబ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్, వైస్ ఎంపీపీలు సత్యంగౌడ్, ఎంపీటీసీలు గోండ స్వామి, ప్రసాద్‌గౌడ్, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ సల్మాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ కుమార్‌సాగర్, చింతల స్వామి, అల్లాడి వెంకటేష్, నాగేందర్, నవీన్, రామాయంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రత్నం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సభకు లక్ష్యానికి మించి జనాలను తరలిస్తాం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త:
మెదక్ పట్టణంలో ఈ నెల 23 న జరుగనున్న సిఎం బహిరంగ సభకు లక్ష్యానికి మించి జనాలను తరలిస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు.బుదవారం నర్సా పూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్ లో నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంను నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి ,నియోజకవర్గ ఇంచార్జీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి,రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మండలాల పరిశీలకుల పాల్గొన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేయడానికి కృషి చేస్తున్నాడని అన్నారు.అంతేగాకుండా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను కార్యక్రమాలు 24 గంటల కరెంటు సరఫరా, రైతుబందు, రైతుభీమా, పింఛన్‌లు,రైతురుణమాఫీ తదితర పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల మన్ననలు పొందాడని అన్నారు.ఈ మేరకు ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు గాను ఈనెల 23 న మెదక్ పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభను ఏర్పాటు చేయనైనదని తెలిపారు. ఈభహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గం నుండి 40 వేల మందిని తరలించాలని టార్గెట్ నిర్ణయించారని తెలిపారు.ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బారీ సంఖ్యలో పాల్గొనడంతో టార్గెట్ కు మించి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సుమారు 50 వేల వరకు మందిని ఈ భహిరంగ సభకు తరలిస్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని ఎంపిపి , ఎంపిటిసీలు, జడ్పిటిసీలు సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు తమ గ్రామాల నుండి అధిక సంఖ్యలో జనాలను తరలించాలని అన్నారు. మెదక్ లో జరిగే సిఎం కెసిఆర్ భహిరంగ సభకు మెదక్ నియోజకవర్గం కంటే నర్సాపూర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని వారు సూచించారు. సిఎం కెసిఆర్ అధ్వర్యంలో నర్సాపూర్‌నియోజకవర్గ అభివృద్ధికిగాను మరిన్ని నిధు కేటాయించాలని సిఎం కెసిఆర్ ను కోరడం జరుగుతుందని అన్నారు.ఈ మేరకు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలంతా సిఎం కెసిఆర్ భహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి లు కోరారు. ఈసమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూనర్సాపూర్ నియోజకవర్గం నుండి సిఎం కెసిఆర్ సభకు అధిక సంఖ్యలో తరిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇందుకు ప్రజా ప్రతిఇధులు గ్రామాలకు వెళ్లి జనాలను తరలించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్,నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అశోక్‌గౌడ్,శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్‌గుప్త, పిఏసిఎస్ చైర్మన్‌లు రాజుయాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, శివ్వంపేట రమణగౌడ్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి,నాయకులు హబీబ్‌ఖాన్, సుధీర్‌రెడ్డి ,జగదీశ్ నాగేశ్, కృపాచారి, ఆంజనేయులుగౌడ్, వివిద మండలాల నాయకుల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలను సీజ్ చేస్తున్న ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్

అనుమతులు లేని జేఎస్ అబ్బాస్ కళాశాల సీజ్

జహీరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: పట్టణంలోని జేఎస్ అబ్బాస్ జూనియర్ కళాశాలను సీజ్ చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు. గోవింద్ రామ్ కథనం ప్రకారం... పట్టణంలో కొనసాగుతున్న జేఎస్ అబ్బాస్ కళాశాలకు 2023-24 విద్యా సంవత్సరానికి గాను అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు. అనుమతులు లేని కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్‌లు పొందకూడదని సూచించారు. ఈ పాటికే విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్‌లు పొంది ఉంటే వెంటనే టిసిలు పొంది ఇతర కళాశాలలో చేరాలని సూచించారు.

తాగిన మత్తులో విద్యుత్ సరాఫర నిలిపివేత..

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 16,(ప్రభాతవార్త):

విధులు ఉంటేనేమి లేకుంటేనేమి..నేనైతే తాగుతా తాగినప్పుడు నా ఇష్టం వచ్చిన ట్లు తూగుతా అవసరమైతే సబ్ స్టేషన్‌లో విద్యుత్‌ను నిలిపివేస్తా.. నన్నేవరు అడుగుతారు అంటు ఓ సబ్‌స్టేషన్ ఆజరేటర్ తాగిన మత్తులో గ్రామస్తులు, విద్యు త్ వినియోగ దారులపై విరుచుకుపడ్డ తీరు ఇది. ఈ సంఘటన జిల్లెడు చౌదరి గూడ మండలంలోని వీరన్నపేట సబ్‌స్టేషన్‌లో అద్దం పట్టినట్టు కనిపించింది. సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నర్సింహా ఆపరేటర్ రెండు రోజులుగా విధులు నిర్వహిస్తున్నాడు. రాత్రి తొమ్మిది అయ్యిందంటే చాలు తప్ప తాగడం పడుకోవడమే ఆయన డ్యూటిగా మారింది. ఈ క్రమంలో మట్టుపక్క గ్రామస్తులు రెండు రోజులు వరుసగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడం, ఫోన్ చేస్తే సమాదానం ఇవ్వకపోవడంతో సబ్‌స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఎంటని ఆసరేటర్‌ను నిలదీశారు. దీనికి ఆపరేటర్ ఫోన్ సైలెన్స్‌లో పడిందని సమాదానం ఇచ్చాడు. ఈ విషయమై స్థాని కులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సబ్‌స్టేసన్‌కు చేరుకుని అక్కడ విధులు నిర్వహిస్తున్న నర్సింహుకు మద్యం స్వాస పరీక్ష నిర్వహించారు. ఇందులో 202 పాయింట్ల మత్తులో ఉన్నట్లు వారు గుర్తించారు. ఈ విషయమై విద్యుత్ ఏఈ రవికుమార్‌కు వివరణ కోరగా విధుల పట్ల నిర్లక్షం వహించి మద్యం సేవించి విధులు నిర్వహించిన నర్సింహాకు మెమూ జారి చేస్తున్నట్లు తెలిపారు.

వేగవంతంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక

-వార్డులలో విచారణ చేపట్టిన మున్సిపల్ సిబ్బంది

తాండూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త :

గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుంది. తాండూ రు పట్టణంలో మున్సిపల్ సిబ్బంది వార్డులలో దరఖాస్తు దారుల ఎంపికపై విచారణ ముమ్మరం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఖాళీ స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ద్వార రూ.3లక్షల ఆర్థిక సహా యం అందిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తాండూరు మున్సిపల్ పరిధిలో 36 వార్డులకు సంబంధించి సుమారు 1195 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సి పల్ పరిధిలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మున్సిపల్ అధికారు లు, సిబ్బంది వార్డులలో విచారణ ముమ్మరం చేశారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారుల వివరాలపై ఆరాతీస్తున్నారు. ఇంటి నిర్మాణానికి స్థలం ఉందా.. లేదా అంటూ అధికారులు స్వయంగా పరిశీలించారు.

కొడంగల్ మున్సిపాలిటీలో ...

కొడంగల్,అగష్టు 16ప్రభాతవార్త : కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో ధరఖాస్తు చేసుకున్న గృహలక్ష్మీ పథకం ధరఖాస్తులను ఇంటింటి తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.బుధవారం మున్సిపాలిటీ సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలోని గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి పరిశీలించారు.మున్సిపల్ సిబ్బంది క్రాంతి,నాగరాజు,మహేష్,విజయ్‌కుమార్ తదితరులు లబ్ధిదారులకు ఇళ్ళకు వెళ్ళి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గృహలక్ష్మీ పథకం ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు తెలిపారు.

ఎఎన్ఎంల వినూత్న నిరసన

తాండూరు టౌన్ ఆగస్టు16,ప్రభాతవార్త :

తెలంగాణ యునెటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐ టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తాండూరు పట్టణంలో కాంట్రాక్టు ఏఎన్ఎంల 2వ రోజు సమ్మె చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడు తూ...రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఎంల కోసం ఇచ్చిన పోస్టుల భర్తీ నోటిఫికేషన్ రద్దు చేసి ఖాళీ పోస్టుల్లో కాంట్రాక్ట్ వారిని సీని యార్టీ ప్రకారంగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నఅధికారులకు వినతిపత్రాలు అందజేశామని అన్నారు.కాంట్రాక్టు ఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని లేనిచో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో కాంట్రాక్టు ఎఎన్ఎంల జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటమ్మ ,తాండూరు డివిజన్ అధ్యక్షుడు శాంత ఉపాధ్యక్షుడు రాజ్యలక్ష్మీ,మల్లమ్మ,కవిత రోజా, వెంకటమ్మ, కోశాధికారి భారతి, ప్రధాన కార్యదర్శి సుమలత, ప్రచార కార్యదర్శి పుష్ప నిర్మల కేవై దేవి,మహదేవి పాల్గొన్నారు.

స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేటగా తీర్చిదిద్దుకుందాం

మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు

సిద్దిపేట రూరల్, అగస్టు 16, ప్రభాతవార్త :

స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా మంత్రి హరీష్‌రావు ఆదేశాలమేరకు ప్రతినిత్యం మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, సిబ్బందితో కలిసి నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజ నర్సు అన్నారు. నడుస్తూ చెత్తఏరివేత కార్యక్రమం లో భాగంగా బుధవారం 23వ వార్డులో మురికి కాల్వల్లో, రోడ్లకు ఇరువైపుల పడేసిన ప్లాస్టిక్ వస్తు వులు, చెత్త, చెదారాన్ని ఏరివేసి ప్రజలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహ నానికి ఇవ్వాలని, ప్లాస్టిక్ వస్తువులు, చెత్త, చెదా రాన్ని మురికి కాల్వల్లో, రోడ్లపై వేయొద్దని అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్లాస్టిక్ రహిత సిద్దిపేటగా తీర్చిదిద్దుకోవ డానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే ప్రాణాంతకరమైన వ్యాధులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేట సాధ్యమవు తుందన్నారు. చెత్త, చెదారాన్ని, ప్లాస్టిక్ వస్తువు లను ఇంటి పక్కన ఖాళీగా ఉన్న స్థలాల్లో పడే యొద్దన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటూ వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల పట్ల


మురికికాల్వలో చెత్తను తొలగిస్తున్న మంజుల

జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కౌన్సి లర్లు నాయకం లక్ష్మణ్, ధర్మవరం బ్రహ్మం, నాయిని చంద్రం, సుందర్, బిఆర్ఎస్ నాయకులు గూడాల శ్రీకాంత్‌గౌడ్, వంగ తిరుమల్‌రెడ్డి, సాకి ఆనంద్, మోయిజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

10 వేల మందితో సిఎం పర్యటనను అడ్డుకుంటాం

-డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్ రూరల్, ఆగస్టు16 ప్రభాతవార్త: ఈనెల 23వ తేదీన ముఖ్య మంత్రి కేసీఆర్‌ను 10 వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, రైతులతో కలిసి అడ్డుకుంటామని డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం గాలిలో మేడలు నిర్మిస్తుందని, ప్రభుత్వ పాలసీలు అన్ని లోపభూయిష్టంగా ఉన్నాయన్నారు. ఇన్ని రోజుల నుండి రోడ్లను బాగు చేయకుండా అలాగే ఉంచి ముఖ్యమంత్రి వస్తున్నారన్న తరుణంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆదర బాదరగా రోడ్డు మరమ్మతులు చేయిస్తున్నారని, కలెక్టర్ కార్యాల యాన్ని రోడ్డు నుంచి చూస్తే మూడు గజాల లోతులో కట్టారని, ఎస్సీ కార్యాలయం కూడా అంతే లోతు లో కట్టారని, కాంట్రాక్టర్లతో కమీషన్‌కు కక్కుర్తి పడి ఇలాంటి పనులు చేస్తు న్నారన్నారు. ఎన్నికలముందు కార్యా లయాలను ప్రారంభోత్సవం చేయడం, రోడ్ల మరమ్మత్తులు చేయడం ఇవన్ని ఎన్నికల స్టంట్లే అన్నారు. ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో భారాసకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీరుతారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున యువత, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో డీసీసీ అధికార ప్రతినిధి, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ లింగం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలి

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి.రాంగోపాల్‌రెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తి

హుస్నాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతీ సంక్షేమ పథకం అర్హులందరికి అ ందించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు.కోమటిరెడ్డి రాంగోల్‌రెడ్డి,బుధవారం రోజున మండలంలోని మహ్మదాపూర్‌తో పాటు హుస్నాబాద్ పట్టణ కేంద్రం లో బిజెపి పల్లెబాట కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబుల ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమాలకు హాజరైన ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు ఎవరెవరికి వచ్చాయని అడిగి తెలుసుకున్నారు.అధిష్టానం పిలుపు మేరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు గృహలక్ష్మి,బిసి బంధు,దళితబందు,డబుల్‌బెడ్‌ర

సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుడుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

రామచంద్రాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఓల్డ్ రామచంద్రాపురం రాయసముద్రం చెరువువద్ద అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి బుధవారం రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేషియాదవ్ భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. రాయ సముద్రం చెరువు వద్ద అసంపూర్తిగా సిసి రోడ్డు పనులు మిగిలిపోవడంతో అటుగావెళ్లే పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు కల్గుతున్నాయని తెలుసుకున్న కార్పొరేటర్ పుష్పనగేష్ జిహెచ్ఎంసి నుంచి రూ. 50 లక్షల మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఆమె అధికారు లను ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ ప్రభు, రామచంద్రారెడ్డి, నగర్ అధ్యక్షులు చంద్రశేఖర్‌గుప్త, వాసుదేవ్, సీఎం మల్లేష్ పాల్గొన్నారు.

ప్రహరీగోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన కార్పొరేటర్

ప్రహరీగోడ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సింధూ ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 16,ప్రభాతవార్త: భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో ప్రహరీగోడ నిర్మాణానికి బుధవారం కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 32 లక్షలతో నిర్మించే ప్రహరీగోడ నిర్మాణం పనులు పూర్తయితే మహిళా భవన్, పాఠశాల విద్యార్థులకు భద్రత కలగడంతో పాటు అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టగా ఉంటుందని ఆమె చెప్పారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్, కాలనీ సొసైటీ అధ్యక్షులు రాజు, సర్కిల్ అధ్యక్షురాలు రాణి యాదవ్, శ్రీలత, స్వరూప, శ్రీదేవి, రామ్ లక్ష్మి, జెబున్, స్వర్ణ, వాణి, శ్రీలక్ష్మి, విజయ, భారతి, దేవి, సెక్రటరీ రాములు, డైరెక్టర్లు రాధాకృష్ణ, అన్నపూర్ణమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

నరోత్తం సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

జహీరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన యువకులు బుధవారం బిఆర్ఎస్ నేత వై.నరోత్తం సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు(అరవింద్, సుధాకర్, రవి కిరణ్, నవిద్‌ఖాన్, సోఫీ అజామ్, ఆదనాన, హైర్, నజీమ్) నరోత్తం కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాణిక్, ప్రభుగౌడ్, రాజ్ కుమార్, పిజి ఈశ్వర్, మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఆంటోనిని సన్మానించిన రేషన్ డీలర్లు

తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రేషన్‌డీలర్లు

జోగిపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త: అందోలు తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఆంటోని, అలాగే బెస్ట్ ఎంప్లాయిగా అవార్డుపొందిన ఉప తహసీల్దార్ సాగర్ మధుకర్‌రెడ్డిలను అందోలు రేషన్‌డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. వారికి పూలమాలలు అందచేసి శాలువాలు కప్పి సన్మానించటంతోపాటు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లె మహేష్, ఉపాధ్యక్షులు వై.సత్యం, కార్యదర్శి తలారి యాదయ్య, సభ్యులు కొశికే శ్రీకాంత్, జుట్టు విఠల్, బాయికాడి సాయి, జుట్ట విఠల్, దత్తు, శంకర్, నర్సింలు పాల్గొన్నారు.

చౌటకూరులో గృహలక్ష్మి ఇంటి స్థలాలను పరిశీలన

చౌటకూరులో ఇంటి స్థలాలను పరిశీలిస్తున్న పంచాయితీ కార్యదర్శి

చౌటకూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు చేసుకున్న ప్రజల ఇంటి స్థలాలను బుధవారం పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులను ఇంటి స్థలాల పరిశీలనకు ప్రత్యేక అధికారిగా నియమించారన్నారు. గ్రామంలో 105 మంది గృహలక్ష్మిలో ధరఖాస్తులు చేసుకున్నారన్నారు. ధరఖాస్తు చేసుకున్న మహిళల సర్టిఫికెట్లను, స్థలాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు.

నార్సింగి నూతన ఎస్ఐగా హైమద్ మోహినుద్దీన్

నార్సింగి, ఆగస్టు 16, ప్రభాతవార్త

నార్సింగి నూతన ఎస్ఐగా హైమద్ మోహినుద్దీన్ బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. గతంలో కామారెడ్డి జిల్లా బిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేశానని, అనంతరం మెదక్ ఎస్పీ కార్యాలయంలో నాలుగు రోజులు ఉండి అక్కడనుండి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు ఎలక్షన్ కమీషనర్ ఆదేశానుసారంగా మెదక్ ఎస్పీ ఆదేశానుసారం నార్సింగి పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో నార్సింగి ఎస్ఐగా విధులు నిర్వహించిన నర్సింలు బాన్సువాడ సమీపంలో బీర్కూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐని నార్సింగి సర్పంచ్ ఎర్రం అశోక్‌గుప్తా, మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేశంగౌడ్‌లు శాలువాతో సన్మానించారు.

పేదలకు అండగా సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 16 ప్రభాతవార్త:
సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. అనంతసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత ఖాజమియా సోదరుడి కుమారుని భార్య ఫాతిమాకు ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం రూ.1,00,000ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, సిర్గాపూర్ మండల అధ్యక్షుడు సంజీవన్ రావుపాటిల్, మనూరు మండల అధ్యక్షుడు విఠల్ రావు, సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సిద్దు, నాయకులు అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిక...

సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరినవారు రుబేన్, అశోక్, సంజీవ్, పేతురు, సాయిలు, వారి కుటుంబ

చెక్కులను అందజేస్తున్న భూపాల్‌రెడ్డి

సభ్యులు చేరారు.కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యులు రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ కిష్టారెడ్డి, నాయకులు హన్మంతురెడ్డి, సంగమేష్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ...

నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సంజీవ్‌సాగర్ తల్లి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. కాగా అదేగ్రామానికి చెందిన నర్సన్న కుమారుడు సుధీర్ శంషాబాద్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.

ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ లక్ష్మిబాయిరవీందర్ నాయక్, మండల కో ఆప్షన్‌సభ్యులు నవాబ్, ఎంపీటీసీ జగదేవి, వెంకట్ రెడ్డి, సర్పంచ్ సుదర్శన్ రావు, ఎంపీపీ తనయులు కర్ర రమేష్ చౌహన్, బిఆర్ఎస్‌వి నారాయణఖేడ్ మండల అధ్యక్షులు పోతుల సుధాకర్ తదితరులు ఉన్నారు.

పోరాటాలతోనే కల్లు గీత వృత్తికి రక్షణ

మనూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త: పోరాటాలతోనే కల్లు గీత వృత్తికి రక్షణ దక్కుతుందని గౌడ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ సూచించారు. మండలంలోని బోరంగ గ్రామంలోని బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంజన్నగౌడ్ అధ్యక్షతన అమరవీరుల యాదిలో సామాజిక చైతన్యయాత్ర సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 2 బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి నుంచి 18న సర్వాయి పాపన్న 373వ జయంతి వరకు సామాజిక చైతన్యం కల్పిస్తున్నామని, అమరుల యాదిలో పేరుతో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్శి బిక్షం, ఎస్.ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశినీ చిన్నమల్లయ్య, పేరుమాండ్ల జగన్నాథం, బొల్లగాని పుల్లయ్య, వర్దేల్లి బుచ్చి రాములు, బైరు మల్లయ్య, వీరగోని చెన్న గౌడ్‌లను సంఘం నాయకులను స్మరించుకుంటూ యాత్రలు కొనసాగుతాయన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న

గౌడ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్

మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

జయంతిని గ్రామగ్రామాన నిర్వహించాలన్నారు.

18న సంగారెడ్డిలో బైక్ ర్యాలీ...

బహుజన వీరులు సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 18వ తేదీన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ఉదయం 9 గంటల నుంచి పట్టణంలోని ఐబి నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు కొనసాగుతుందన్నారు. కలెక్టరేట్ ఆవరణలో జయంతి సభను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు కుమార్‌గౌడ్, శేఖర్‌గౌడ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు నరసింహాగౌడ్,నాయకులు లక్ష్మాగౌడ్, భూమాగౌడ్, రామచంద్రగౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేశం గౌడ్, అంజాగౌడ్, బాలాగౌడ్, బాలరాజ్ గౌడ్, పండరి గౌడ్, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తదితరులు

సిఎం రాక... నర్సాపూర్‌లో పరిశుభ్రత పనులు

నర్సాపూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ మెదక్‌కు రాక సందర్భంగా నర్సాపూర్‌లో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, పరిశుభ్రత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కార్మికులచే నర్సాపూర్‌నుండి మెదక్ వెళ్లే ప్రధాన రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటి నీరు పోయుడం జరిగింది. అంతేగాక బస్టాండ్ ప్రధాన రోడ్డు గుండా పరిశుభ్రం చేశామని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. కాగా దుకాణాల ముందు పుట్‌పాత్‌లలో పెద్ద చెట్ల కుండీలను ఏర్పాటు చేశామని తెలిపారు. సిఎం కెసిఆర్ ఈ రోడ్డుగుండా మెదక్‌లో జరిగే బహిరంగ సభకు వెళుతున్నందున పరిశుభ్రం చేశామని, అదేవిదంగా నర్సాపూర్ బస్టాండ్ రోడ్డులో చెత్తాచెదారాలు లేకుండా పనులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను అరెస్ట్ చేయడం అన్యాయం

టిఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

నర్సాపూర్, ఆగస్టు 16.ప్రభాతవార్త: సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను అక్రమంగాఅరెస్ట్‌చేయడం అన్యామని టిఎస్‌యుటిఎఫ్ మెదక్‌జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రావు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు టైంస్కేల్ ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుదవారం హైదరాబాద్‌లోని ఎస్పిడి కార్యాలయం ముందు నిరసన చేస్తున్నవారిని పోలీసులు అరెస్ట్ చేసి నిర్భందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా స్వామ్య బద్దంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యోగులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. వారికోర్కెలను ప్రభుత్వానికి తెలియజేయడం కోసం తీసుకున్న ఉద్యమ రూపం తప్ప మరేమీకాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సిఆర్‌పి, కెజిబివి సిఆర్‌టి, పిజీ సిఆర్‌టి, ఎస్ఓ, ఇతర సిబ్బంది అందరికి టీ టైం స్కేల్ ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని టిఎస్‌యు టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాస్‌రావు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పద్మారావు డిమాండ్ చేశారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

మెదక్ రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త: నేడు మెదక్‌లో నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగులే సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్సీ, కేసీఆర్ రాజకీయ వ్యక్తిగత కార్యదర్శి శేరి సుభాష్‌రెడ్డి కోరారు. నిరుద్యోగ యువతి, యువకులు బయోడేటాలను సంబంధిత, సర్టిఫికెట్‌లతో ఉదయం 9 గంటల వరకు మెదక్‌లో హాజరుకావాలన్నారు. 70 ప్రవేటు పరిశ్రమల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. పదవ తరగతి పాస్,ఫెయిల్ అయిన వారి నుండి పిజి పూర్తి చేసిన వారు ఈ జాబ్‌మేళాలో పాల్గోనాలని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో తాను నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్ఏలు

మున్సిపల్ ముందు విఆర్‌ఏల నిరసన

జహీరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు విఆర్ఏలు బుధవారం ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి ఆయా ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు కల్పించిన విషయం పాఠకులకు విధితమే. బుధవారం విధుల్లో చేరేందుకు 25 మంది విఆర్ఏలు విధుల్లో చేరేందుకు మున్సిపాలిటీకి వచ్చి కమీషనర్‌కు కలుసుకుని తమ అపాయింట్‌మెంట్ ఉత్తరాలను అందచేశారు. అయితే మున్సిపల్ కమీషనర్ మల్లారెడ్డి విధుల్లో చేరేందుకు వచ్చిన విఆర్ఏలను రేపటి నుంచి (17వ తారీఖు నుంచి) ఉదయం 5 గంటలకు కార్యాలయానికి వచ్చి శానిటేషన్ అధికారి చెప్పిన విధంగా శానిటేషన్ పనులు, సఫాయి పనులు చేయాలని ఆదేశించడంతో విఆర్ఏలు నిరసనకు దిగారు. తాము సఫాయి పనులు చేయడం ఏమిటని, అలాంటి పనులు చేయమని, అవసరమైతే ఉద్యోగాలను వదులుకుంటామని నిరసన వ్యక్తం చేస్తూ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఇదిలా ఉండగా విఆర్ఏలు జాయినింగ్ ఉత్తరాలను కమీషనర్‌కు అందించారు. సఫాయి పనులు చేయమని జిల్లా కలెక్టర్‌తో కలిసి విన్నవిస్తామని విఆర్ఏలు పేర్కొన్నారు.

బాధిత కుటుంబీకులకు పరామర్శ

మిరుదొడ్డి, ఆగస్టు 16, ప్రభాతవార్త : దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామంలో చంద్రమౌళి కుటుంబాన్ని బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అమె వెంట సర్పంచ్ పంజరి శ్రీనివాస్, పార్టీ నాయకులు రవి, చంద్రం, రాజేశ్వర్, మురళి, చంద్రం, రాజిరెడ్డి, రమేష్,శ్రీనివాస్, రాము, నర్సింహ్మారెడ్డి, ఇంద్ర, రాజశేఖర్, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ఎంపిపి

మిరుదొడ్డి, ఆగస్టు 16, ప్రభాతవార్త : అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎంపిపి సాయిలు అన్నారు. గొల్ల కుర్మలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సబ్సీడిపై గొర్రెలను పంపిణీ చేస్తుందన్నారు. మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో బుధవారం అయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో 11 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా 9 మందికి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక లక్ష 75 వేల రూపాయాలతో ఒక్కో కుటుంబానికి 20 గొర్రెలతో పాటు ఒక గొర్రె పొట్టేలు అందించడం జరుగుతుందన్నారు. గొల్ల, కుర్మల అర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుష్పబాగులు, డాక్టర్ మౌనిక, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు లింగం, ఎల్లారెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికి దళితబంధు ఇవ్వాలంటూ ధర్నా

జోగిపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:
దళితబంధు అర్హులైనవారికికాకుండా బంధుప్రీతి, సానుభూతిపరులకే ఇవ్వటం ఏంటని ఆగ్రహించిన గ్రామస్తులు ధర్నాకు దిగారు. మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో మొత్తం 127 దళిత కుటుంబాలుంటే కేవలం 8మందికి మాత్రమే దళిత బందుకు ఎలా ఎంపిక చేస్తారంటూ ఆ గ్రామ దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని దళితులందరికీ దళితబంధు ఇవ్వాల్సిందేనని బుధవారం అందోలు ఎంపిడివో సత్యనారాయణకు మెమోరాండం అందచేయటంతోపాటు అసలు ఏ విధంగా ఎనిమిది మందిని ఎంపిక చేశారంటూ ప్రశ్నించారు. అయితే తమకు కలెక్టర్ నుంచి వచ్చిన జాబితానే అని ఆయన సమాధానం ఇవ్వటంతో ఆగ్రహించిన దళితులు అక్కడి నుంచి నేరుగా జోగిపేటలోని హనుమాన్ చౌరస్తాకు చేరుకుని అక్కడ సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

జోగిపేటలో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న మన్‌సాన్‌పల్లి గ్రామ దళితులు

దళితబంధులో పక్షపాతం చూపుతున్నారని, తమ పార్టీకి చెందినవారికి బందువులకు మాత్రమే ఈ పథకం కింద ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. అలాకాకుండా అర్హులైన దళితులందరికీ దళితబందు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఏఓ

న్యాల్‌కల్, ఆగస్టు 16, ప్రభాతవార్త: మండలంలోని గంగ్వార్ చౌరస్తాలోని వెంకటేశ్వర ఎరువుల, విత్తనాలు దుకాణాన్ని బుధవారం వ్యవసాయ అధికారి ఎన్.లావణ్య తనిఖీ చేశారు. అమ్మకానికి సిద్ధంగా ఉంచిన ఫెస్టిసైడ్ శాంపుల్‌లను సేకరించినట్లు లావణ్య పేర్కొన్నారు. దుకాణంలో రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి బిల్లులు అందించాలని, రైతులు సైతం తాము కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించిన బిల్లులను తీసుకుని సాగు చేసిన పంట రాసులు అయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

రామతీర్థం ఆంజనేయస్వామి గుడిలో అఖండ జ్యోతి

ఆలయంలో అఖండ జ్యోతిని వెలిగిస్తున్న భక్తులు

పాపన్నపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలోని శ్రీరామబంటు ఆంజనేయస్వామి వారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని అఖండ జ్యోతిని వెలిగించి ప్రారంభించినట్లు బిఆర్ఎస్ నాయకులు బాబాగౌడ్ పేర్కొన్నారు. ఆలయంలో వెలిగించిన జ్యోతి రౌండ్ ద క్లాక్‌గా (24 గంటలు) పాటు వెలుగుతూ ఉంటుందన్నారు. అఖండ జ్యోతి బద్రీనాథ్ ఆలయంలో మాదిరిగా నిత్యం వెలుగుతోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పూజారి అడివప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

కేతకి ఆలయానికి భక్తుల పాదయాత్ర

మనూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త: శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు పాదయాత్రగా తరలివెళ్లారు. ఝరాసంగంలో కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయానికి బుధవారం అధిక శ్రావణ మాస అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మనూర్‌తోపాటు మండలంలోని మైకోడ్ తదితర గ్రామాల నుంచి భక్తులు ఝరాసంగంకు పాదయాత్రగా వెళ్లి దైవదర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అమావాస్య పర్వదినాన పరమేశ్వరుడిని దర్శించుకుంటే శుభాలు కల్గుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. దారిపొడుగున స్వామి వారిని స్మరిస్తూ భక్తులు కాలినడక స్వామి వారి దర్శనానికి పయనమయ్యారు.

19న మొగుడంపల్లి సర్వసభ్య సమావేశం

జహీరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త: ఈ నెల 19వ తేదీన నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్ ఒక ప్రటకనలో పేర్కొన్నారు. ఎంపిపి అధ్యక్షురాలు ప్రయాంక గుండారెడ్డి అధ్యక్షతన ఉదయం 11.30 గంటలకు జరిగే సమావేశానికి ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి నివేదికలతో విధిగా హాజరు కావాలని సూచించారు. మండల సభ్యులు సమావేశానికి హాజరై మండలాభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేయాలని ఎంపిడిఓ మహేష్ సూచించారు.

మిత్ర-88 ఆధ్వర్యంలో ముగ్గురు విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్

జోగిపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త: మిత్ర-88 ఆధ్వర్యంలో పదవ తరగతిలో గత సంవత్సరానికిగాను అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్‌తోపాటు నగదు బహుమానాన్ని అందచేశారు. జోగిపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు మిత్ర-88గా ఏర్పడి, పది సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి సహకారం అందించటంతోపాటుప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్ అందచేస్తున్నారు. అందులో భాగంగానే కె.శ్రీకాంత్‌కు అల్లె శివరాజ్ స్మారకంగా అల్లె మహావీర్ గోల్డ్‌మెడల్ అందచేయగా, మర్రి ప్రదీప్ రూ.2వేలు నగదు బహుమతి అందచేశారు. అలాగే ఏ.అభిషేక్‌కు దుర్గారెడ్డి స్మారకంగా ఎం.శ్రీనివాస్‌రెడ్డి గోల్డ్‌మెడల్ అందచేయగా చందూరి రమేష్ రూ.2వేల నగదు బహుమతిని అందచేశారు. ఆర్.ప్రవీన్‌కు కోటగిరి కళావతి స్మారకంగా జగన్నాథం గోల్డ్‌మెడల్ అందచేయగా నాదులాపూర్ విఠల్ రూ.2వేలు నగదును అందచేశారు. వీరందరికి మిత్ర-88 తరపున ప్రశంసాపత్రాలనూ అంద చేశారు.

అక్రమ అరెస్టులు తగదు

మునివల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త: సమగ్రశిక్షాలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు హక్కుల సాధన కోసం(పే స్కేలు, రెగ్యూలరైజ్ చేయాలని) హైదరాబాద్‌లోని ఎస్పిడి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారిని అరెస్టులు చేయడం తగదని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యండి ఖంరోద్దిన్, జిల్లా కార్యదర్శి అశోక్‌కుమార్, మునిపల్లి మండల అధ్యక్షులు లక్ష్మణ్‌లు విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా తమ హక్కుల సాధన కోసం నిరసన వ్యక్తం చేయడం తప్పా అని వారు ప్రశ్నించారు. పోలీసులు అరెస్టు చేసిన ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సిఆర్‌పి, కేజీవిబి, సిఆర్టీ, మస్సేంజర్ తదితర సిబ్బందిని టైం స్కేలు ఇవ్వాలని, రెగ్యూలర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా కౌన్సిలర్ గోవర్ధన్, నాయకులు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

80మందికి డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్సుల అందజేత

నార్సింగి, ఆగస్టు 16, ప్రభాతవార్త : మండల కేంద్రంలో బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు శరణ చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు మైలారం లక్ష్మణ్ ఆధ్వర్యంలో దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆదేశానుసారంగా నార్సింగి పట్టణానికి చెందిన 80 మం